ప్రజాశక్తి

శుక్రవారం 19 జులై 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా





కొనసాగుతున్న గాలింపు చర్యలు

ఎంపిడిఒ కుటుంబానికి అధికారులు, ప్రజాప్రతినిధుల పరామర్శ



గాలింపు చర్యల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపిడిఒ మండవ వెంకటరమణారావు ఆచూకీ కోసం ఏలూరు కాలువలో గురువారం గాలింపు చర్యలు కొనసాగాయి. కృష్ణాజిల్లా ఎస్‌పి పర్యవేక్షణలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కానూరులో ఉంటున్న ఎంపిడిఒ కుటుంబాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

వార్త 5లో



కానూరులో ఎంపిడిఒ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కాలువలకు జలకళ

- ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రధాన కాలువలకు నీరు
- ఉమ్మడి కృష్ణాజిల్లాలోనూ విస్తారంగా వర్షాలు
- సాగు పనుల్లో నిమగ్నమైన రైతులు



ఏలూరు కాలువలో ప్రవహిస్తున్న నీరు

ప్రజాశక్తి-గన్నవరం

ఏలూరు కాలువకు జలకళ వచ్చింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు, పట్టిసీమ నీరు చేరికతో అధికారులు బ్యారేజీ నుంచి ప్రధాన కాలువలకు నీటిని మళ్లించారు. దీంతో గన్నవరం నియోజకవర్గం గుండా ప్రవహించే బందరు రైవస్ కాలువ, ఏలూరు కాలువ నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. దీంతో కాలువల పరిధిలోని డెల్టా రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. ముఖ్యంగా కేసరపల్లి, నిడమానూరు, జక్కులనెక్కలం, బుద్ధవరం, దావాజీగూడెం, తేలప్రోలు, పెద్ద అవుటపల్లి, ఆత్కూరు తదితర గ్రామాల్లో రైతులు వరి సాగుకు సిద్ధమయ్యారు.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. గత రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. గురువారం ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 80.8 మిల్లీమీటర్లు, అత్యధికంగా తిరువూరు మండలంలో 13.4 మి.మీ, చందర్లపాడులో అత్యల్పంగా 04 మి.మీ వర్షం కురిసింది.

... పూర్తి వార్తలు లోపలి పేజీల్లో

అక్రమ క్వారీయింగ్‌పై చర్యలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ: నిబంధనలకు విరుద్ధంగా అక్రమ క్వారీయింగ్ నిర్వహించినా, జాగ్రత్తలు పాటించకపోయినా సంబంధిత లీజుదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని క్వారీ లీజుదారులు, గనులు భూ గర్భ శాఖ అధికారులతో గురువారం విజయవాడలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కంచికచర్ల, జి.కొండూరు మండలాల్లో అత్యధికంగా క్వారీల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ నెల 15వ తేదీ పరిటాల శివారు క్వారీలో జరిగిన ఘటనలో ముగ్గురు కార్మికులు మృతిచెందడం బాధాకరమన్నారు. క్వారీలలో పాటించాల్సిన నిబంధనలు, క్వారీ విస్తీర్ణం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాత పూర్వకంగా ఉన్నప్పటికీ వాటిని పాటించకపోవడం దురదృష్టకరమన్నారు. జెసి సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 154 క్వారీలు నమోదై ఉండగా వాటిలో 69 క్వారీలలో రోడ్ మెటల్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నాయని, మిగిలిన 85 క్వారీలలో ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదని తెలిపారు. ప్రతి క్వారీ పరిశీలనకు వీలుగా చివరివరకు రహదారి తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి క్వారీకి సెల్ఫ్ అడిట్ తప్పనిసరని, ప్రతి నెల నిర్వహించే మైనింగ్ వివరాలు, అక్కడి ప్రస్తుత నిర్మాణం, ప్రమాదం జరిగే అవకాశం ఉందా అన్న దానిపై కనీస అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సేఫ్టీగా మైనింగ్ నిర్వహించలేని వాటిని తాత్కాలికంగా నిలుపుదల చేస్తామన్నారు. క్వారీదారులకు వారం రోజుల సమయం ఇవ్వడం జరుగుతుందని ఈలోగా సేఫ్టీకి సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికను గనులు భూ గర్భ శాఖ (మిగతా 2లో)

రామ్‌కో సిమెంటు ఫ్యాక్టరీలో ప్రమాదం

- హైవిసి మిషన్ తగిలి కార్మికుడు మృతి
- న్యాయం కోరుతూ కుటుంబసభ్యుల ఆందోళన





నాగులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట ధర్మవరప్పాడు తండాలోని రామ్‌కో సిమెంట్ కర్మాగారంలో గురువారం జరిగిన ప్రమాదంలో ఓ కార్మికుడు మృతిచెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జయంతిపురం గ్రామానికి చెందిన మూఢావత్తు నాగులు (45) గ్యారేజీలో పని చేస్తున్న సమయంలో హైవిసి (రోడ్డు క్లీన్ చేసే) మిషన్ రివర్స్ వస్తున్న సమయంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో నాగులుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. నాగులుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రమాదంలో మృతిచెందిన నాగులు కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు, జయంతిపురం గ్రామస్తులు సిఐటియు ఆధ్వర్యంలో రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఆందోళనకు దిగారు. (మిగతా 2లో)



వార్త 5లో

మచిలీపట్నంలో మానవహారం నిర్వహిస్తున్న న్యాయవాదులు, ప్రభుత్వ ఉద్యోగులు

హెల్మెట్ ధారణ... ప్రాణానికి రక్షణ

పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు

- మంత్రి కొల్లు రవీంద్ర



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నానికి త్వరలో చాలా పరిశ్రమలు రాబోతున్నాయని, వాటి ద్వారా లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం మచిలీపట్నంలోని అతిథి గృహంలో మంత్రి విలేకరులతో మాట్లాడారు. చాలామంది పారిశ్రామికవేత్తలు మచిలీపట్నంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నారన్నారు. అందులో భాగంగానే కోట్లాది రూపాయలతో బిపిసిఎల్ ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు కాబోతుందని చెప్పారు. విద్యుత్, బ్యాటరీల స్టోరేజీ తదితర పరిశ్రమలు నెలకొల్పేందుకు సిఎం ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా భావించి తాము పని చేస్తున్నామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కు (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) చట్టం వల్ల నిజమైన హక్కుదారుడు చాలా నష్టపోయే ప్రమాదం ఉందని గుర్తించే తమ ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. మచిలీపట్నం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ, మురుగునీటి వ్యవస్థ సరిగ్గా లేదని, చెత్తాచెదారం పేరుకుపోయి ఉందని, కొన్ని డివిజన్లో కాలువల నుండి పూడికలను తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని, త్వరలో అన్నిచోట్ల పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తామని చెప్పారు. త్వరలో అంతర్గత రహదారులు, ఆర్అండ్‌బి రహదారులను బాగు చేస్తామన్నారు. అమృత్ పథకం కింద 58 కోట్ల రూపాయల వ్యయంతో మచిలీపట్నంను అభివృద్ధి చేస్తామన్నారు.

పర్యాటకం, క్రీడారంగాల అభివృద్ధికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడంతో పాటు ఆర్థిక వ్యవస్థకు, ఉపాధికి చోదకశక్తిగా పర్యాటక రంగం నిలుస్తోందని, క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఈ నేపథ్యంలో పర్యాటక, క్రీడా రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్‌లో పర్యాటకం, క్రీడా రంగాలపై ఆయా శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలు, క్రీడా మైదానాలు, శిక్షణ జరుగుతున్న తీరు తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు ఆయా ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కొండపల్లి ఫోర్ట్ ట్రెక్కింగ్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కొండపల్లి బొమ్మల కళాకారులను ప్రోత్సహించేలా, ఆ కళకు మరింత ఆదరణ లభించేలా ఆ ప్రాంతాన్ని టూరిజం కోణంలో అభివృద్ధి



చేయాలని చెప్పారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో వివిధ క్రీడల్లో అందిస్తున్న శిక్షణ, అందుబాటులో ఉన్న కోచ్‌లు, మౌలిక వసతులపై చర్చించి క్రీడారంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అదే విధంగా విద్యాధరపురం స్టేడియం అభివృద్ధి ప్రణాళిక, డిఎస్‌ఎ పరిధిలోని మైదానాల వినియోగం తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అభివృద్ధి అధికారి బి.గోపాల్, డివిజనల్ మేనేజర్ (విజయవాడ) కృష్ణచైతన్య, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఎ అజీజ్ పాల్గొన్నారు.

అలాగే పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమంపైనా కలెక్టర సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యుత్తమ బోధన ప్రణాళిక ద్వారా విద్యను అందించడంతో పాటు కో కరిక్యులర్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆరోగ్యకర జీవన విధానంపై దృష్టి సారించేలా సేంద్రియ వ్యవసాయంపైనా అవగాహన పెంపొందించాలన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకునేలా కిచెన్ గార్డెనింగ్‌లో ఆరో తరగతి, ఆపై తరగతుల విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. బాల్య వివాహాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ తదితర అంశాలపై షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్ఈవో యువి సుబ్బారావు, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ: రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ మారేపోగు మోహన్‌రావు కుటుంబ సభ్యులకు యాక్సిస్ బ్యాంకు



తరుపు నుండి వచ్చిన రూ.64 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు కమిషనర్ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి కృష్ణమూర్తి నాయుడు, ఎఒ రంగారావు, యాక్సిస్ బ్యాంకు క్లస్టర్ హెడ్ మురళి, బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

అక్రమ క్వారీయింగ్‌పై చర్యలు

అధికారులకు అందజేయాలన్నారు. జిల్లాలో 15 రోజుల పాటు కమిటీ తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. క్వారీలలో పనిచేసే కార్మికులు ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారి పూర్తి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. మైనింగ్ నిబంధనల ప్రకారం ఉండవలసిన రిజిస్టర్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై సేఫ్టీ అడిట్ తప్పనిసరిగా పాటించాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో గనులు భూ గర్భ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వీరాస్వామి పాల్గొన్నారు.

రామ్‌కో సిమెంటు ఫ్యాక్టరీలో ప్రమాదం

ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాదానికి గురై మృతిచెందిన నాగులు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలోనే ప్రమాదం జరిగినా కనీసం ప్రథమ చికిత్స చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని పేర్కొన్నారు. బంధువులకు వెంటనే సమాచారం ఇవ్వలేదన్నారు. ప్రమాదానికి రామ్‌కో సిమెంట్ యాజమాన్యం బాధ్యత వహించాలని, కార్మికుడి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్ ప్రసాద్, ఆర్.శేషు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపీనాయక్ పాల్గొన్నారు.విషయం తెలుసుకున్న నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్, ఆర్టీవో రవీంద్రరావు, శ్రీరామ్ చిన్నబాబు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. విధుల్లో ఉన్న కార్మికుడు మృతిచెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని, కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. దీంతో నందిగామ ఎసిపి, ఆర్‌డిఒల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు, యాజమాన్యంతో చర్చలకు దిగారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

విజయసాయిరెడ్డి వ్యాఖ్యలకు ఖండన

విజయవాడ : రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివిధ ఛానళ్లు, పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ , ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్లు తీవ్రంగా ఖండించాయి. పెద్దల సభలో సభ్యులుగా ఉండి ఒక కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్న వ్యక్తి వ్యక్తిగత దూషణలకు పాల్పడటం, కించపరిచే వ్యాఖ్యలు చేయడం, మీడియాలో పనిచేసే వ్యక్తుల పట్ల చులకన భావంతో కూడిన వ్యాఖ్యలు చేయడం విచారకరమని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదరుశలు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఎపిబిజెఎ కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజు పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి జర్నలిస్టుల పట్ల చేసిన వ్యాఖ్యలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫెడరేషన్ రాజ్యసభ ఛైర్మన్‌కు లేఖ పంపనున్నట్లు తెలిపారు. మహిళలకు సంబంధించిన అంశాలు, వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన అంశాలు ప్రస్తావించే సందర్భంలో మీడియా సంయమనంతో వ్యవహరించాలని, వృత్తి విలువలకు భంగం కలిగించని రీతిలో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రత్యేక కమిటీ

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లాలో యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు.. అదేవిధంగా సుస్థిర ఉపాధి లభించేలా చేయిపట్టి నడిపించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ కృషి చేస్తుందని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు.గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ సజన.. డి ఆర్ డి ఎ, లీడ్ బ్యాంక్, నైపుణ్యాభివద్ధి, మెప్మా, పరిశ్రమలు తదితర శాఖల అధికారులతో యువతలో నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సజన మాట్లాడుతూ ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించినట్లయితే సరైన ఉపాధి లభిస్తుందని.. తద్వారా యువతీయువకులకు ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందన్నారు. ఈ దిశగా ప్రత్యేక కమిటీ దష్టిసారించాలని సూచించారు. వివిధ శాఖలు సమిష్టిగా కషిచేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని.. పెంపొందించాల్సిన నైపుణ్యాలు, ఇప్పటికే నైపుణ్యాలు ఉన్నవారికి ఉపాధి చూపించడం వంటివి చేయాలన్నారు. అదేవిధంగా తమ కాళ్లపై తాము నిలబడుతూ మరో పదిమందికి ఉపాధి కల్పించేలా స్వయం ఉపాధి దిశగా కూడా యువతను నడిపించాలని.. మహిళా ఔత్సాహికులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక వర్క్ షాపులు నిర్వహించాలని ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంఎల్ఎ


తోట్లవల్లూరులో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కుమార్‌రాజా

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : అధికారులు అలసత్వం వదిలి ప్రజాసేవకులుగా సమస్యల పరిష్కారానికి కషి చేయాలని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం ఎంపిపి ఈడుపుగంటి రాజామణి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని, కులమత వర్గ విభేదాలకు తావు లేకుండా నియోజకవర్గ అభివద్ధి తన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తానని కుమార్ రాజా అన్నారు. సమావేశానికి కొన్ని శాఖల ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంపై మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి కూడా అధికారులు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనిగిరిలంక గ్రామంలో మంచినీటి పంపు హెడ్ గ్రామంలోని అంగన్వాడి టీచర్ తీసుకెళ్లి గ్రామ ప్రజలకు తాగునీరు లేకుండా చేసిన ఘటన పైన, గ్రామానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహించే ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం పైన ఎన్నోసార్లు తీర్మానాలు చేసి ఉన్నతాధికారులకు తమ నివేదికను సమర్పించినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామ సర్పంచి పెరాటి సుజాత ఎమ్మెల్యేకు తెలిపారు. బొడ్డపాడు గ్రామ సచివాలయ నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని వీటి పైన నివేదిక తెలుసుకుని నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ ఎమ్మెల్యేకు వివరించారు. జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, తాసిల్దార్ ఎం. కుసుమకుమారి, ఎంపీడీవో సత్యనారాయణ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి మొవ్వ:** మొవ్వ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించారు.. మొవ్వ మండలంలో రైతు సోదరులకు పొలాలకు కరెంట్ సరఫరా సరిగా జరగడం లేదని, పలుచోట్ల స్తంభాలు విరిగిపడి ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ గురించి పలువురు సర్పంచులు సమస్యలు తెలపారు. అనంతరం శాసనసభ్యుల వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. అలాగే కాజ దగ్గర గల బ్రెయిలీ బ్రిడ్జి దగ్గర శాశ్వత వంతెన ఏర్పాటుకు గ్రాంట్ విడుదల చేశారని,త్వరగా పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండలరావు, జెడ్పిటిసి సభ్యులు రాజుల పాటి పార్వతి,సర్పంచులు పాల్గొన్నారు.

పోలవరం కాలువపై శాశ్వత మోటార్లు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : పోలవరం కుడికాలువపై పర్మినెంట్ మోటార్లు ఏర్పాటు కోసం కషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం తెలిపారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మోటార్ల ఏర్పాటు కోసం పలు దఫాలు నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. కోటిరూపాయల ఖర్చుతో నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో మొత్తం 96 మోటర్లు ఏర్పాటు చేసేందుకు అంచనాలు సిద్ధం చేశారని చెప్పారు. ఈ మోటర్లు ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ను కలిసి అంచనాలను అందచేశామన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా తక్షణమే మోటార్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా మోటర్లు ఏర్పాటు సాధ్యం కాకపోతే సొంత నిధులు వెచ్చించి మోటర్లు ఏర్పాటు చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. బ్రహ్మయ్య లింగయ్య చెరువును రిజర్వాయర్ గా మార్పు చేసి పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు పర్యాటక, నీటిపారుదలశాఖ అధికారులతో చర్చలు జరిపిన యార్లగడ్డ ఈ పనులకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

తాగునీరు అందించేందుకు తక్షణమే చర్యలు : ఎంఎల్ఎ


అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ : అమృత్ పథకంలోని ఫేజ్-2లో ఏర్పాటు చేసిన పైపు లైన్లు నండి తక్షణమే తాగునీరు అందించేలా అధికారలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువాం స్థానిక ఏలూరు రోడ్డు టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో మున్సిపల్ పబ్లిక్ హెల్త్, వాటర్ వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమత్ ఫేజ్ 2లో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటికి కుళాయి పనులపై సమీక్షించారు. ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసి ఏళ్ళు గడుస్తున్నా, నేటికీ తాగునీరు ఎందుకు సరఫరా చేయలేకపోతున్నారని అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. నీరు సరఫరా కాకుండా కేవలం పైప్ లైన్ కనెక్షన్లను ఇవ్వడం వల్ల అవి ఎవరికి ఉపయోగం లేకుండా పోతున్నాయన్నారు. అతి త్వరలో పాతపంపుల చెరువు గండిపూడ్చి రివిట్మెంట్‌తో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ వాటర్ వర్క్స్ డిఇ ప్రభాకర్, అమత్ ఫేజ్ 2 కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : క్రీడలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో హెచ్‌సియల్ హీల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తోడ్పాటునందిస్తున్నట్లు ఆ సంస్థ సమన్వయ కర్త బి. సత్య నారాయణరావు తెలిపారు. గురువారం గన్నవరం మండలంలోని గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాల, కేసరపల్లి, దావాజీగూడెం, గొల్లనపల్లి ఉన్నత పాఠశాలకు షుమారు 35వేల రూపాయల విలువ కలిగిన క్రీడా పరికరాలను ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభ గల క్రీడా ఆణిముత్యాలను వెలుగులోకి తీసుకు వచ్చి ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యం తో చేసే ప్రయత్నమే ఈ తోడ్పాటు అన్నారు. గన్నవరం ఉన్నత పాఠశాల లో జరిగిన పంపిణి కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, ఆర్జా గోపి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభం ఎప్పుడో..?

- కొత్తమాజేరులో వైద్యశాల నిర్మాణం పూర్తయినా ప్రారంభించని వైనం

ప్రజాశక్తి-చల్లపల్లి: గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆయుష్మామ్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటుచేసిన విలేజ్ క్లినిక్లు ప్రారంభం కాకపోవటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలాను గుణంగా సంక్రమించే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రజా ప్రతినిధులు, వైద్యనిపుణులు సూచిస్తున్నపటికీ ప్రస్తుత సీజన్ లో జ్వరాల సంఖ్య పెరగడంతో ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రు లను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ పరంగా వనరులు ఉన్నప్పటికీ పాలకులు అధికారులు వాటిని విస్మరించడంతో సామాన్యులు కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించక తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం సైతం ఆయుష్ మాన్ భారత్ పేరుతో నెలకొల్పబడిన గ్రామాలలోని జ్వర పీడితులు సైతం కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించక తప్పడం లేదు. చల్లపల్లి మండల పరిధిలోని కొత్తమాజేరులో వైద్యశాల నిర్మాణం పూర్తయినా, నేటి వరకు తలుపులు తెచ్చుకోకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో పేద బడుగు ప్రజలకు సత్వరమే వైద్యం అందుతాయన్న ఆశలు అడియా సలవుతున్నాయని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సీజన్లో సీజన్ వ్యాధుల బారిన పడిన రోగులు దూర ప్రాంతాలైన చల్లపల్లి, మచిలీపట్నం వెళ్ళవలసి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో ని చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ క్లినిక్ లు ఇదే తరహా లో దర్శనం ఇవ్వడంతో పేద రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే వర్షాకాలం సీజన్ నేపథ్యంలో సాధారణ, డెంగ్యూ జ్వరాల బాధితులు పెరుగుతున్న నేపథ్యంలో తక్షణమే ప్రభుత్వం ఈ విధమైన వైద్య శాల ల పై ద్రుష్టి సారించి ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందించ బడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కొత్తమాజేరులో నిరుపయోగంగా ఉన్న క్లినిక్

రిక్షాను ఢీ కొట్టిన కంటైనర్

- వ్యక్తిలోకి దిగబడిన ఇనుపరాడ్డు


రిక్షా కార్మికుని తొడభాగంలో దూసుకుపోయిన ఇనుపరాడ్డు

ప్రజాశక్తి-ఘంటసాల : రోడ్ల వెంబడి చెత్త సేకరిస్తూ జీవనం సాగించే ఓ వ్యక్తి తీవ్ర ప్రమాదానికి గురైన సంఘటన ఘంటసాల మండలం లంకపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు అందిం చిన వివరాల మేరకు చల్లపల్లి కోమలా నగర్ కు చెందిన ఆరిగి దుర్గా ప్రసాద్ చెత్త సేకరిస్తూ జీవనం సాగిస్తున్నాడు. చెత్త సేకరణలో భాగంగా లంకపల్లి గ్రామంలో చెత్త సేకరించుకుని రిక్షా పై చల్లపల్లి వైపు వస్తున్నాడు. మచిలీపట్నం నుంచి చల్లపల్లి వైపు వస్తున్న కంటైనర్ బలంగా ఢీ కొనడంతో రిక్షా విరిగిపోయి కంటైనర్. చక్రాల్లో ఇరుక్కుపోగా, ఇనుపరాడ్డు దుర్గా ప్రసాద్ కుడికాలుతోడలో దిగిపోయింది. దీంతో స్థానికులు 108 సమాచారం అందించగా వారు సంఘటా స్థలానికి చేరుకుని మచిలీపట్నల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించినట్లు తెలిపారు. ఎస్ఐ కె.ప్రతాప్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాల సేకరించి బాదితుడు దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా కంటైనర్ డ్రైవరు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

న్యాయవాదులకు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది, ప్రాతికేయుడు డాక్టర్ దుక్కిపాటి రాధాకష్ణమూర్తికి గ్లోబల్ ఫౌండేషన్‌చే జాతీయస్థాయిలో బంగారు నంది అవార్డు వచ్చిన సందర్భంగా, లీగల్ బార్ అసోసియేసన్ సభ్యుడు గుడివాడ శివప్రసాద్ లడఖ్‌లో ఎతైన ప్రదేశం వద్దకు బైక్‌పై వెళ్ళినందుకు వారిని గురువారం న్యాయవాదులు సత్కరించారు. బార్ అసోసియేసన్ సభ్యులు మహ్మద్ రఫీ, చోరగుడి కుటుంబరావు, సిహెచ్ సూర్యరావు, ఎం.వెంకటేశర్లు మాట్లాడుతూ గుడివాడ న్యాయవాది దుక్కిపాటి రాధాకష్ణమూర్తి గుడివాడ శివప్రసాద్, లీగల్ బార్ అసోసియేషన్ తరుపున ఎత్తయిన ప్రదేశం లడఖ్‌కు వెళ్ళడం చాలా గొప్ప విషయమన్నారు. అక్కడ ఎంతో చాకచాక్యంగా వ్యవహరించి తిరిగి రావడం ఒక సాహసమన్నారు. అనంతరం న్యాయవాదులు రాధకృష్ణమార్తి, శివప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు.

కాలువల్లో గుర్రపు డెక్కను తొలగించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వర్షాలు కురుస్తున్న దష్ట్యా పంట పొలాలు ముంపుకు గురి కాకుండా సాగునీటి కాలువలు, డ్రైనేజీ కాలువలలో గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నీటిపారుల శాఖ అధికారులతో సాగునీరు, డ్రైనేజీ కాలువల్లో గుర్రపు డెక్కల తొలగింపు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వచ్చిన మీ చౌంగ్ తుఫాను వలన సాగునీటి కాలువలు, డ్రైనేజీ కాలువల్లో పూడు , గుర్రపు డెక్కలు తొలగించకపోవడంతో పంట పొలాలు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు బాగా కురుస్తున్న దష్ట్యా మరల అటువంటి పరిస్థితి పునరావతం కాకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. టెండర్లు ఆమోదించిన కాలువలలో గుర్రపు డెక్క తొలగింపును వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో కాలువలు పంట పరిస్థితి ఎలా ఉందో పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖ ఎస్ .ఈ. ప్రసాదు, డ్రైనేజీ ఈ.ఈ. విజయలక్ష్మి, పలువురు ఏఈలు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీతకు అభినందన



విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నందిగామ : ఢిల్లీలోని సైన్స్ ఎగ్జిబి షన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన నంది గామ ప్రాంతానికి చెందిన విద్యార్థి సఫాన్ షాబాజ్‌ను నందిగామ మాజీ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు అభినందించారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావును ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన విద్యార్థి మహమ్మద్ సఫాన్ షాబాజ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణానికి చెందిన ప్రొఫెషనల్ ఏరోబిక్ ట్రైనర్ మహమ్మద్ నూరుద్దీన్ కుమారుడు సఫాన్ షాబాజ్ ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో (హ్యూజ్ పవర్ సేవింగ్ సిస్టం బై సోలార్) అనే అంశంపై అత్యుత్తమ ప్రతిభా నైపుణ్యం కనబరిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక, సామాజిక అంశాలపై పరిజ్ఞానం పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు.

తొలగించిన పెన్షన్లు పునరుద్ధరించండి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి) గురు వారం డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తపేట కొండ ప్రాంతం అడ్డరోడ్డులో స్థానికుల సమస్య లను కార్పొరేటర్ అడగ్గా వారు గత ప్రభు త్వంలో తొలగించిన పెన్షన్లు పునరుద్ధరిం చాలని కోరారు. కొత్త పెన్ష న్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు బాగోలేవని మర మ్మ తులు చేయించాలని, మా కొండ ప్రాంత మెట్ల మార్గం, డ్రైయిన్ల పరిస్థితి సరిగ్గా లేదని బాగుచెయ్యాలని కోరారు. విఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఇబ్బందులను తొలగిస్తానని వారికి కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ రాజు, మలేరియా సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు. దోమల మందు వెంటనే కొట్టించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ సెక్రెటరీ గోలి శ్రీనివాస్, రామకృష్ణ, బండారు బాబూరావు, సతీష్, రాఘవ, శంకర్, స్థానికులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మైలవరం : విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి ఎల్.బాబు పేర్కొన్నారు. స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం గిరిజన మంత్రిత్వ శాఖ సౌజన్యంతో పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, నోట్ పుస్తకాలను గురు వారం విద్యార్థులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆషాడం సారె

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : తూర్పు ఇబ్రహీంపట్నం కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహిళలు అత్యంత వైభవంగా గంగానమ్మకు ఆషాడం సారె సమర్పించారు. రామాలయం నుంచి గంగానమ్మ అమ్మవారి ఆలయానికి ఆషాడం సారెతో మహిళలు ప్రదర్శనగా తరలివచ్చారు. ముందుగా కోదండ రామాలయంలో సీతమ్మవారి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపుగా బయలుదేరి గంగానమ్మ దేవస్థానం వరకు కోలాటం జానపద నృత్యాలతో అమ్మవారిని ఊరేగించారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక తిరుపతమ్మ అమ్మవారికి గురువారం ఆషాడం సందర్భంగా అమ్మవారి పుట్టింటి అనిగండ్లపాడు గ్రామం నుంచి మహిళలు, పెద్ద ఎత్తున ఆషాఢ సారెను సమర్పించారు. ముందుగా గ్రామంలోని రామాలయం దగ్గరకు మహిళలు చేరుకుని భారీ ర్యాలీగా ఆలయం వద్దకు తోడుకొని వచ్చి అమ్మవారికి, సహదేవతలకు ఆషాడం సారే సమర్పించారు. దేవస్థానంలోని నిత్య కళ్యాణ మండపం వద్ద ఆషాడం సారెను ఉంచి వేద పండితుల మంత్రోచ్చారణ నిర్వహించారు.

నేటినుండి శాకంబరీ దేవి ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 19, శుక్రవారం నుండి ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థా నంలో శాకంబరీ దేవి ఉత్సవాలు ప్రారంభ మౌ తాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు గురువారం తెలిపారు. 19, 20, 21 తేదీలు (మూడు రోజుల పాటు) జరిగే శాకంబరీ దేవి ఉత్సవాల



సందర్భంగా సంబంధిత ఏర్పాట్లను పూర్తిచేసినట్లు తెలిపారు. మొదటిరోజు 19న ప్రారంభమయ్యే శ్రీ అమ్మవారి శాకంభరీ దేవి ఉత్సవాల సందర్భంగా శ్రీ అమ్మవారి, ఆలయ ప్రాంగణాలు పలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతో అలంకరణ చేయు నిమిత్తం గురువారం ఆలయ ఇఇ, వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో కాయ గూరలు మాలగా చేసే పనులు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో దేవాలయ అధికారులు, సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.

చిట్టినగర్ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో...

చిట్టినగర్‌లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానంలో కూడా శుక్రవారం నుండి శాకంబరీదేవి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యానారాయణ, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి)లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రజారోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు : గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని తిరువూరు మండలం ప్రత్యేక అధికారి, డ్వామ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జె.సునీత పంచాయతీ కార్యదర్శులకు, వైద్య సిబ్బందికి సూచించారు. తిరువూరు మండల పరిషత్ ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో పారిశుధ్య పనుల గురించి, తాగునీటి సరఫరాపై చర్చించారు. ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె చెప్పారు. తుఫాన్ కారణంగా ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు, కాలువలను శుభ్రం చేయించటం, చెత్తాచెదారం లేకుండా చేసి బ్లీచింగ్ చల్లించాలని దోమల మందు పిచికారి చేయించాలని ఆమె కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చిట్యాల నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఎంపిడిఓ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు.



సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయని, ప్రజలను వాటి నుండి కాపాడేందుకు కావలసిన అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో ప్రతిరోజు జ్వర పీడుతుల సర్వే చేయించాలని ప్రాజెక్టు డైరెక్టర్ వైద్యాధి కారులకు సూచించారు. తిరువూరులోని అభ్యుదయ పాఠశాలను సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి వెంకటరత్నం, ఎంఈఓ శ్యామ్, ఎన్ఆర్ఈజీ ఎస్ ఏపిఓ మున్ని పాల్గొన్నారు.

రెన్యువబుల్ ఎనర్జీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నారాయణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సిహెచ్.వివిఎస్.నారాయణ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తాడేపల్లిలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఏపీ జెన్కో, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు డిప్యూటేషన్‌పై పంపారు. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో ఎఫిషియన్సీ అండ్ ప్లానింగ్ విభాగాధిపతిగా నారాయణ బాధ్యతలు నిర్వర్తించి, అందరి మన్ననలు పొంది, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ సాధించిన విజయాల్లో ప్రధాన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయనను ఎపిఎస్ఈబి ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్



నారాయణను సత్కరిస్తున్న సహోద్యోగులు

ఎన్‌టిటిపిఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అభినందించి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కోశాధికారి తానికొండ మణిబాబు ఇండిపెండెంట్ లేబర్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ బేతపూడి కాంతారావు తదితరులు పాల్గొని నారాయణను అభినందించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

ప్రజాశక్తి - నందిగామ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశించారు. నందిగామ బాబు జగ్జీవన్ రావు భవన్‌లో గురువారం నందిగామ నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా



మాట్లాడుతున్న ఎంపి చిన్ని

సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ డయేరియా నిర్మూలనకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజా సమస్యలపై పనిచేయాలని సూచించారు. శాశ్వత మంచి నీటి పథకానికి 89 కోట్లు ఉన్నాయని జవాబు చెప్పారు. నందిగామలో మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. తాగునీటికి ఎంత నిధులు అవసరమవుతాయి మొత్తం డీటెయిల్స్ ఇవ్వాలని, ఎంత నిధులు అవసరమైతే చెప్పాలని కోరారు. తాగునీరు, ఇళ్ళు, వైద్యం, ఇసుక, రెవెన్యూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నందిగాం ఎంఎల్ఎ తంగిరాల.సౌమ్య మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఆర్‌డిఒ రవీంద్రరావు, మున్సిపల్ కమిషనర్ హేమమాలిని, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో పారిశుధ్య పనులు గురువారం రెండో రోజు నిర్వహించారు. వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచడంపై సర్పంచ్ తుళ్లి మల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి వనిత పర్యవేక్షణలో జెసిబి సహాయంతో వర్షపు నీరు ప్రవహించడానికి వీలుగా రహదారులకు ఇరువైపులా కాలవలు పూడిక తీయించారు, మురుగునీరు ప్రవహించడానికి వీలుగా కాలవలు శుభ్రం చేయించారు. వీధుల వెంట సున్నం, బ్లీచింగ్ చల్లించారు.



పారిశుధ్య పనులు చేస్తున్న దృశ్యం



విజయసాయిరెడ్డి క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో విలేకరుల పట్ల అమర్యాదపూర్వకంగా మాట్లాడిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి విలేకరులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్‌లోని ఎపిఎమ్‌పిఎ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విజయసాయి రెడ్డి రాజ్యసభ సభ్యులు అనే విషయాన్ని విస్మరించి మాట్లాడితే మున్ముందు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థని కించపరిచే విధంగా రాజ్యసభ సభ్యులు నోరు పారేసుకోవడం పట్ల సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విజయ సాయి రెడ్డి నిజంగా నీతి పరుడని నిరూపించు కొనేందుకు వెంటనే ప్రత్యర్థుల డిమాండ్ మేరకు డిఎన్ఎ పరీక్షలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి యేమి నేని వెంకట రమణ, నగర అధ్య క్షులు తాళ్లూరు అనిల్ కుమార్, నగర కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కోట రాజా, సంయుక్త కార్యదర్శి మానేపల్లి మల్లిఖా ర్జునరావు, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసరావు (ఎన్ఎస్ఆర్) పాల్గొన్నారు.

ఇదేం పద్ధతి..!

ప్రజాశక్తి - తిరువూరు : పాఠశాలలో విద్యార్థులు కింద కూర్చుని భోజనం చేస్తున్న పాఠశాల ఆవరణ ప్రదేశం ఆ అధికారిణికి అపవిత్రమైనదనుకుంట..చెప్పులు విడవకుండా వెళ్లారు. వైద్య శిబిరం నిర్వహిస్తున్న దేవాలయ ఆవరణం పవిత్రమైనదనుకుంట.. బయట చెప్పులు విడిచి వెళ్లారు. డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి సునీత గురువారం కోర్టు పక్కనే గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విజిట్‌కు వెళ్లారు. పాఠశాల ఆవరణలో కింద కూర్చుని భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు చెప్పులు బయట విడవకుండా వెళ్లి వారితో మాట్లాడుకుంటూ అటూ ఇటూ తిరిగారు. అసలే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పాఠశాల ఆవరణం చెప్పులతో తిరగడంతో పరిశుభ్రత కోల్పోయినట్లుగా మారిపోయింది. ఆతర వాత ఆమె చిట్టేల గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తు న్న దేవాలయ ఆవరణంలో వైద్య శిబిరం పరిశీలించటానికి చెప్పులు బయట విడిచి వెళ్లారు. ఒక జిల్లా అధికారి విద్యార్థుల భోజనం చేస్తున్న ప్రదేశాన్ని అపవిత్రంగాను, మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న దేవాలయ అవరణాన్ని పవిత్రంగా చూడటం పలువురిని విస్మయానికి గురిచేసింది.



భోజనం చేస్తున్న పిల్లల దగ్గరికి చెప్పులతో వచ్చిన అధికారి

కొనసాగుతున్న గాలింపు చర్యలు

ఎంపిడిఒ కుటుంబ సభ్యులకు అధికారులు, ప్రజాప్రతినిధుల పరామర్శ



గాలింపు చేస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

ప్రజాశక్తి-గన్నవరం/కంకిపాడు : గన్నవరం మండలం కేసరపల్లిలో ఎంపిడిఓ రమణారావు ఆచూకీ కోసం గురువారం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. పెనమలూరు పోలీసులు సమక్షం లో ఎన్డీఆర్ఎఫ్ బందం కేసరపల్లి ఏలూరు కాలవలో గాలింపుకు దిగారు. ఈనెల 15న ఇంటి నుంచి వెళ్లిన రమణారావు తిరిగి రాలేదు. మచిలీపట్నంలో పని ఉందని బైక్‌పై వెళ్లిన ఆయన రైల్వే స్టేషన్ బైక్ పార్కు చేసి యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ ఎక్కి విజయవాడ మధురా నగర్ రైల్వేస్టేషన్ దిగినట్లు చెబుతున్నారు. అప్పటి నుంచి అదృశ్యమై య్యారు. సూసైట్ నోటు రాసి కుటుంబసభ్యులకు పంపారట. పెనమలూరు పోలీసు స్టేషన్ లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఏలూరు కాల్వలో దూకి ఉండోచ్చని అనుమానంతో కాల్వలో వెతుకుతున్నారు. 55 లక్షల రూపాయలు ఫ్రెరి ఫీజు బకాయిలు ఉన్నాయని వసూలకు చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లేఖ రాసినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో చీఫ్ విప్ గా పనిచేసిన ప్రసాదరాజు అండదండలంతో నిందితులు డబ్బులు చెల్లించడంలేదని లేఖలో పేర్కొన్నారట. మార్చి 31 రిటైర్డ్ కావాల్సిన ఉన్న ఇంతవరకు రిలీవ్ కాలేదు. వైఎస్సాఆర్ సీపీ వేధింపు కారణంగానే ఆచూకి తెలియడం లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కేసరపల్లి వద్ద ఏలూరు కాలవలో వెతికిన ఎంపీడీవో శవం దొరకలేదు. కాలవలో నీరు ఉదతంగా ప్రవహిస్తుండడంతో శవం కిందకు కొట్టుకుపోయిందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపిడి కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు మహదేవపురం కాలనీలో నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా,వెస్ట్ గోదావరి కలెక్టర్ నాగ రాణి, నర్సాపురం మాజీ ఎంఎల్ఎ బందారు మధు నాయుడు, తాడిగడప మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ పరామర్శించారు.



జగనన్న కాలనీ రహదారి బురదమయం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని జగనన్న కాలనీకి వెళ్లే రహదారి బురదగా మారి నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉందని జగనన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జగనన్న కాలనీకి వెళ్లే రహదారి బురదమయంగా మారిందని కాలనీలో నుండి బయటకు రావడానికి కూడా వీల్లేని పరిస్థితి ఉందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇంటిలో నుండి బయటకు వచ్చి నిత్యవసర వస్తువులు కొనుక్కోవడానికి కూడా వీలులేని పరిస్థితి ఉందని అంటున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి రహదారికి కనీసం మరమతులు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

హెల్మెట్ ధారణ... ప్రాణానికి రక్షణ

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం "హెల్మెట్ ధరించడంపై" వన్-కె అవగాహన నడక(ర్యాలీ) జిల్లా కోర్టు ప్రాంగణం నుండి ప్రారంభమై నగర ప్రధాన వీధుల గుండా రేవతి థియేటర్ సెంటర్ వరకు, తిరిగి జిల్లా కోర్టు ప్రాంగణం చేరుకునేలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. హెల్మెట్ ధరించడం భారం కాదు- "రక్షణ", హెల్మెట్ ధారణ-ప్రాణానికి రక్షణ అంటూ నినాదాలు చేస్తూ నగర ప్రధాన వీధుల గుండా ర్యాలి నిర్వహించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అవగాహన కల్పిస్తూ జిల్లా కోర్టు ఉద్యోగులు, వివిధ సంస్థల లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు పోలీసులు వన్ కె ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకష్ణయ్య, పలువురు న్యాయ మూర్తులు, న్యాయవాదులు,పోలీస్, రవాణా వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు శిరస్త్రాణం, సీట్ బెల్ట్ ధరించాలి

జిల్లాలో ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం (హెల్మెట్) ధరించడంతో పాటు సీట్ బెల్ట్ వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉద్యోగులకు శిరస్త్రాణం ధరించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిసి పురేంధర్, ఎంవిఐలు సోనీ ప్రియా, సిద్ధిఖ్, సంగీతరావు ఏఎంవిఐలు లోకనాథ్, సత్యనారాయణ కలెక్టరేట్ ఏవో నాంచారయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,అరుణ సారిక, కలెక్టర డికె బాలాజీ తదితరులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వాహన చోదకులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రమాదాలు నివారించాలని అవనిగడ్డ సబ్ కోర్ట్ న్యాయమూర్తులు పిలుపునిచ్చారు. మండల న్యాయ సేవ అధికార కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అవనిగడ్డ సబ్ కోర్టు నుండి రాజీవ్ సెంటర్ వరకు న్యాయవాదులు పోలీసులు విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. అవనిగడ్డ సబ్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ బాలు నాయక్ మేజిస్ట్రేట్ గోపీనాథ్ అవనిగడ్డ సీఐ త్రినాథ్ ఎస్సై జి రమేష్ బాబు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సహకా రఘురాం ప్రసాద్ ప్రభుత్వ న్యాయవాది చిట్టిపోలు ప్రసాద్ పాల్గొన్నారు

రేపు మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి కల్లక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 20వ తేదీన అనగా శనివారం ఓల్డ్ రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీ పట్టాభి మెమోరియల్ ట్రెనింగ్ సెంటర్-ఆర్ఎస్ఈటీఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్)లో జిల్లా ఉపాధి కల్పన శాఖ మరియు జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ జాబ్ మేళాను ఉమ్మడి కష్ణ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. ఈ మినీ జాబ్ మేళా కార్యక్రమంలో మెడ్ ప్లస్, రవి కన్స్ట్రక్షన్, కోటక్ బ్యాంక్,బెక్రో టాస్క్,ఓజోన్ సెక్యూరిటీ,శ్రీ రామ్ ఫైనాన్స్ తదితర కంపెనీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు 12 వేల నుండి 20వేల వరకు వేతనం లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు.ఇతర వివరములకు 8142416211 (వాట్సాప్ కాల్ మాత్రమే)నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

కృష్ణా యూనివర్శిటీ ఇన్‌ఛార్జి విసిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్రంలో 17 యూనివ ర్సిటీలకు ఇంచార్జి విసిలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కృష్ణా యూనివర్సిటీ ఇంచార్జి విసిగా కాకినాడ జెఎన్టియు ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాసరారావు నియమితులయ్యారు.

వెంకమ్మ ఆలయ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మ వారి దేవస్థానంలో గత మూడు సంవత్సరాలు నుండి చైర్మన్ గా సేవలు అందిస్తున్న బోయన ప్రదీప్ (భాను) గురువారం తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. మూడు సంవత్సరాలుగా అమ్మ వారి ఉత్సవాలు,పండుగలు, దేవస్థానం లో జరిగిన పలు అభివద్ధి కార్యక్రమాలకు సహకరించిన గ్రామ పెద్దలు,భక్తులు, పాలకమండలి సభ్యులు మరియు సిబ్బంది అందరికీ హదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

బిబిగూడెం రహదారి గుంతలమయం

- తరచుగా ప్రమాదాలు
- వాహనదారులు, గ్రామస్తుల ఇబ్బంది



పూర్తిగా గోతులు పడిన రోడ్డు

ప్రజాశక్తి-గన్నవరం : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని బిబి గూడెం గ్రామ ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. కో-ఆపరేటివ్ బ్యాంకు వద్ద నుంచి చర్చి వరకు గ్రామంలో ఈ రహదారి వర్షాలకు గోతులు పడింది. గోతుల్లో నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే రోడ్డు అడుగడుగునా గుంతలు పడి నడ వటానికి కూడా వీలు లేకుండా ఉంది. గ్రామంలో ప్రధాన రహదారి ఆర్అండ్ బీ పరిధిలో ఉంది. రోడ్డు దాదాపు 2 కిలోమీటర్ల మేర ఉంది. గ్రామంలోనే దాదాపు కిలోమీటర్ మేర రోడ్డు విస్తరించి ఉంది. గొల్లనపల్లి, చిక్కవరం నుంచి బీబీ గూడెం మీదుగా గన్నవరానికి ప్రతి రోజూ సిటీ బస్సులు, లారీలు, ఆటోలు దాదాపు 170 వరకు తిరుగు తున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు నిత్యం రాకపోకలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది.

అధికారులు స్పందించాలి : నిత్యం ట్రాఫిక్ ఉండే ఈ రోడ్డు పునర్నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలి. రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఆర్అండ్ పరిధిలో ఉన్న రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజల సమస్యలు గుర్తించి గతంలో మరమ్మతులు చేయించారు. రోడ్డు గుంతలు పడి సమస్యగా మారి నందున వెంటనే కొత్త రోడ్డు వేయాలని కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు బోయపాటి మురళీకృష్ణ కోరుతున్నారు.

గుడ్లవల్లేరు-అడ్డాడ రహదారి గోతులమయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు నుండి అడ్డాడ వెళ్లే రహదారి ధ్వంసం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీని నుండి పెంజెంద్ర గ్రామం వరకు రహదారి పెద్ద పెద్ద గుంతలు పడి ధ్వంసం అయింది. ఈ రహదారి లో నిత్యం గుడ్లవల్లేరు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించడానికి విద్యార్థు, ఉపాధ్యాయులు ప్రయాణిస్తారు. విజయవాడ వెళ్లడానికి ఈ రహదారి ద్వారా వెళ్తే దగ్గరగా ఉంటుందని ఉద్యోగస్తులు, కార్మికులు, వ్యాపారస్తులు ద్విచక్ర వాహనాలలో, కారులు, బస్సుల లో ప్రయాణిస్తూ ఉంటారు. రహదారిలో ప్రయాణించాలంటే ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుచున్నారు.





రహదారులు జలమయం : వాహనదారుల ఇబ్బందులు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామం ప్రధాన రహదారి, కంకిపాడు నుండి గన్నవరం, గుడివాడ వెళ్ళు ప్రధాన రహదారులపై కొద్దిపాటి వర్షానికి నీళ్లు నిలబడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు జలమయమయ్యాయి. ఈ విషయం గురించి స్థానికులు వేమూరి నాగేశ్వరావు మాట్లాడుతూ పునాదిపాడు ఫ్లైఓవర్ దగ్గర నుండి పంచాయతీ ఆఫీస్ వరకు నీటితో నిండిపోయి కనీసం రోడ్డు కనిపించకుండా వర్షం వచ్చిన ప్రతిసారి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు. అధికారులు తక్షణం స్పందించి రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు.

'అల్ట్రాటెక్' మృతుల సంతాప సభ

జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ గ్రామ సమీపంలో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈ నెల 7న ప్రమాదంలో మృత్యువాత పడ్డిన ఆవుల వెంకటేష్, బాణావత్ స్వామి నాయక్, పరిటాల అర్జునరావు, బొంత శివన్నారాయణ మృతులకు బుధవారం రాత్రి సిపిఐ ఆధ్వర్యంలో సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఫ్యాక్టరీలో వరుస ప్రమాదాలు జరుగుతున్న తమకున్న ఆర్థిక, రాజకీయ పలుకుబడితో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేసి కార్మికులను యాజమాన్యం కట్టు బానిసలు లాగా కార్మికుల పట్ల వ్యవహరిస్తూ 16 మంది కార్మికులు క్షతగాత్రులు అవ్వడానికి కారణభూతమైన ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించి ఈ దుర్ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బూదవాడలో సిపిఐ ఆధ్వర్యంలో 22 మంది సభ్యులతో గ్రామ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుట్టి రాయప్ప, ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొత్తూరి రమణ, ఏఐటియుసి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - మైలవరం : కాలేజీ, పాఠశాలల్లో డ్రగ్స్ తీసుకోకుండా పిల్లలకు నిరంతరం అవగా హన కల్పించాలని ఎసిపి మురళీ మోహన్ సూచించారు. గురువారం స్థానిక ఎల్‌హెచ్‌ఆర్ డిగ్రీ కళాశాలలో అబ్యూస్, ఫైట్ ఎగైనెస్ట్ నార్కోటిక్స్‌పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించడంలో సేఫ్ సొసైటీ దిశగా అడుగులు వేయడానికి విద్యాసంస్థలు పోలీస్ వారితో కలిసి రావాలన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ యాంటీ క్లబ్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ కిషోర్ బాబు, మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో ఉన్న అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, కళాశాలలు ప్రిన్సిపాల్‌లు, హెచ్‌ఎంలు మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డ్రగ్స్ వాడకంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సి.ఐ బి.సత్యనారాయణ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్ శశిధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత మానసిక బలహీనత వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడతారని, ఆ తరువాత ఇది ఒక వ్యసనంగా మారుతుందని అన్నారు. డ్రగ్ ఎబ్యూజ్ వల్ల జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, మన మైండ్ మన కంట్రోల్ ఉండదని తెలిపారు. డ్రగ్ ఎబ్యూజ్ లేని సమాజాన్ని సాధించటంతో పాటు ప్రతి ఒక్కరికి దాని ద్వారా కలిగే నష్టాలను తెలియజేయడానికి ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్.ఐ.యన్ కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి మాదక ద్రవ్యాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామ్మోహన రావు, డైరెక్టర్ ఆఫ్ అకడమిక్స్ చిరంజీవి, డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి, కళాశాల అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

క్షీణించిన శాంతిభద్రతలు : మల్లాది

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో గత నెలన్నర రోజులుగా శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని విజయవాడ వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వినుకొండలో నడిరోడ్డుపై వైసీపీ కార్యకర్త రషీద్ దారుణ హత్య తీవ్రంగా కలిచివేసిందని మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దారుణ మారణకాండపై ఇప్పటికైనా గవర్నర్, కేంద్ర హెూం శాఖ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆరాచకం రాజ్యమేలుతుంది : షేక్ ఆసిఫ్

వన్‌టౌన్ : రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పాలనలో ఆరాచకం రాజ్యమేలుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ ఆసిఫ్ గురువారం ఓ ప్రకటనలో విమర్శించారు. హత్యలు, లైంగిక వేదింపులు, విధ్వంసాలే చంద్రబాబునాయుడు ప్రభుత్వ ప్రాధాన్యతలుగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. పల్నాడు జిల్లా వినుకొండలో నడిరోడ్డుపైన యువకుడిని కత్తులతో నరుకుతుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఎన్‌డీఏ కూటమి నేతలు ఈ విధమైన అడ్డగోలు దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు.

రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్, వత్సవాయి : రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమకస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండేపూడి చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు గురువారం ప్రజాసంఘాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నున్నా గ్రామ సచివాలయంలో జూనియర్ అసిస్టెంట్ బి.లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడారు. నున్నలో 2023వ సంవత్సరంలో వర్షభావ పరిస్థితుల వల్ల పంటలు పండక 233 మంది రైతులు, కౌలు రైతులు /2023 డిసెంబర్‌లో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ వల్ల 500 ఎకరాలలో పంటలు దెబ్బతిని 250 మంది రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చినట్టుగానే రూ.20 వేలు రైతులకు పెట్టుబడి సాయం జమ చేయాలని కోరారు. విద్యుత్ మీటర్లకు సంబంధించిన జి.ఓ. నెం.22 రద్దు చేయాలని, ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు.



విజయవాడ రూరల్‌లో వినతిపత్రం ఇస్తూ...



వత్సవాయిలో వినతిపత్రం ఇస్తూ...

కౌలు రైతులకు గుర్తింపు కార్డులకు భూయజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులివ్వాలన్నారు. ఉపాధి పని 200 రోజులకు పెంచాలన్నారు. రోజుకు రూ.600లు పెంచాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రైతు నాయకులు చిన్న వెంకటరెడ్డి, ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు రంగారెడ్డి పాల్గొన్నారు. వత్సవాయిలో కౌలు రైతు సంఘం మండల నాయకులు తమ్మినేని రమేష్ రైతు సంఘం నాయకులు తమ్మినేని రాంబాబు, కంచర్ల కొండయ్య, కౌలు రైతు సంఘం నాయకులు నాగరాజు, నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు అడ్డగింత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ శివారు అనాసాగరం వద్ద జాతీయ రహదారి పక్కన సబ్ రోడ్ నిర్మాణాన్ని భూ బాధితులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... సుమారు 2020లో నందిగామలోని విజయవాడ వై జంక్షన్ వద్ద నుంచి అనాసాగరం వరకు నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణం చేశారు. దీనికి సంబంధించి బైపాస్ రోడ్డుకు ఇరువైపులా సబ్ నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే రోడ్డు పక్కన రైతులకు చెందిన భూములను జాతీయ రహదారుల సంస్థ సేకరించింది. ఆనాటి నుంచి నేటి వరకు అధిక శాతం మంది రైతులకు నష్టపరిహారం అందించలేదు. కొందరికి మాత్రం నష్టపరిహారం అందింది. ఈ నేపథ్యంలోనే అనాసాగరం వద్ద సబ్ వే నిర్మాణ పనులు నిలిచిపోయాయి. విజయవాడ రోడ్డులో వై జంక్షన్ వద్ద నిర్మాణ పనులు నిలిచి పోయాయి. అయితే వై జంక్షన్ వద్ద పనులు అప్పటి జిల్లా కలెక్టర్ చొరవతో రైతులకు నష్టపరిహారం అందిస్తామని చెప్పారు. పనులను రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా బలవంతంగా చేపట్టారు. రైతులు ఎదురు తిరగడంతో నిలిచిపోయిన పనులను గురువారం రెవెన్యూ, జాతీయ రహదారి సంస్థ అధికారులు, పోలీసులు కలిసి వచ్చి పనులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే నష్టపరిహారం రాని రైతులందరూ ఏకమై పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా అనేకమార్లు సర్వేలు, దస్త్రాలు అంటూ స్థానిక రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగిన తమకు నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు అడిగిన విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు చెప్తున్నారే తప్ప ఫలితం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తమ సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేయాలని, త్వరితగతిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.



జాతీయ రహదారి సబ్ రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకున్న రైతులు

ఎన్ఎస్‌పి కాలువ భూమి ఆక్రమణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ శివారు కెవిఆర్ కాలేజీ పక్కనుంచి వెళ్లు ఎన్ఎస్‌పి కాల్వ పక్కనే సర్వే నెంబర్ 648/4సి వద్ద ఎన్ఎస్‌పి కాల్వ భూమి ఆక్రమణకు గురైనట్లు సమాచారం. దీనికి సంబంధించి అక్కడ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒక ఎకరం వ్యవసాయ భూమిలో రెవెన్యూ, మున్సిపల్, సిఆర్‌డిఎ అనుమతులు లేకుండా ప్లాట్‌లు వేసి అమ్ముకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ ఎకరం భూమితో పాటు ఎన్ఎస్‌పి కాల్వ భూమిని సైతం ఆక్రమించి రియల్ ఎస్టేట్ ప్లాట్ వేసి అమ్మి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్లాట్‌లు సైతం మూడు నెలల కాలంలోనే నందిగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారంపై నందిగామ రెవెన్యూ, మున్సిపల్, సిఆర్డిఎ అధికారులకు ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని సమాచారం.

ప్రమాదాల నివారణపై అవగాహనా, ర్యాలీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం నందిగామలో న్యాయవాదులు హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నందిగామ న్యాయవాదులు, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన నందిగామ కోర్టు భవన సముదాయము నుండి గాంధీ సెంటర్ వరకు హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడుకోండి' హెల్మెట్ ధరించండి – ట్రాఫిక్ రూల్స్ పాటించండి' అని ర్యాలీలో నినాదాలు చేశారు. ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు, ఎస్ఐ పండు దొర, ట్రాఫిక్ ఎస్ఐ విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ అడిషనల్ చైర్ పర్సన్ కె.శ్రావణి, ఎం.శోభారాణి సూచించారు. గురువారం పట్టణంలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు హెల్మెట్ ధరించాలని అవగాహన ర్యాలీ కోర్టు వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనదారులను న్యాయమూర్తులు పూలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎజిపిటిఎల్ నరసింహారావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అన్నెపాగ సుందర్రావు, జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, ఎస్ఐలు, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దుర్గగుడి ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నాగరాజు (32) రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే ఇంద్రకీలాద్రిపైన వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ గుడిలో ప్రొవిజినల్ స్టోర్‌లో సుమారు 15 ఏళ్లుగా నాగరాజు పనిచేస్తున్నాడు. నాగరాజు మధురానగర్ మధ్య కట్ట రోడ్డులో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈయనకు భార్య, కుమారుడు (3), కుమార్తె (5) ఉన్నారు. కుమార్తె గత కొంత కాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడుతోంది. అయితే బుధవారం దుర్గగుడిలో విధులు ముగించుకుని రాత్రి సిటీ బస్సులో ఇంటికి వెళ్తున్న నేపథ్యంలో సింగ్‌నగర్ బుడమేరు వద్ద బస్సు దిగుతున్న నాగరాజును ఆటో ఢీకొంది. దీంతో నాగరాజు తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం సమయంలో నాగరాజు మృతిచెందాడు.



మన ఊరు మన బాధ్యత

ప్రజాశక్తి - గంపలగూడెం : పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మన ఊరు పరిశుభ్రత మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు తెలిపారు. గాదవారిగూడెంలో ప్రజలకు అసౌకర్యంగా ఉన్న డ్రైనేజీ పూడిక, చెత్త తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

లక్ష్యాన్ని చేరుకోవాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి మండల స్థాయి అధికారులు ఎవరి లక్ష్యాలు వారు సాధించాలని మెప్మా పీడీ వెంకటనారాయణ తెలిపారు. ఆయన గంపలగూడెం మండల ప్రత్యేక అధికారిక నియామకమై మొదటిసారిగా వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్‌లో అధికారులతో సమావేశమై మాట్లాడుతూ గ్రామాల్లో ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పలుచోట్ల తనిఖీలు నిర్వహించి తగు సూచనలు చేశారు.

విద్యాసామాగ్రి అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని కుదప గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లను మండల పరిషత్ అధ్యక్షులు దేవి ప్రవణ్య వీరాస్వామి నాయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నేడు చిల్లకల్లు 220 కెవి సబ్ స్టేషన్ పరిధిలో జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో సాంకేతిక కారణాల దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాసరావు తెలిపారు. జగ్గయ్యపేట, తొర్రగుంటపాలెం, బలుసుపాడు, అనుమంచిపల్లి, గరికపాడు, షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట గండ్రాయి, ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా, ఇండస్ట్రీస్ హెచ్‌సిఎల్, రామ్ కో మైనింగ్, సెయిల్, కోహెన్స్, మైలాన్ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కాబట్టి వినియోగదారులు సహకరించాలని కోరారు.

జిల్లా లీగల్ అడ్వైజర్‌గా కరీముల్లా

ప్రజాశక్తి - నందిగామ : జై ఆంధ్ర–జై భారత్ సమచార హక్కువేదిక జిల్లా లీగల్ అడ్వైజర్‌గా నందిగామ చెందిన న్యాయవాది పఠాన్ కరీముల్లా నియమితులయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షులు సుమిత్రానందన్ మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి జిల్లా అధ్యక్షులతో పాటు లీగల్ అడ్వైజర్ కూడా సమావేశంలో ఈ ఆర్టిఐ 2005 చట్టంపై అవగాహన కల్పించాలని తెలిపారు.

మునేరు నుండి నీరు విడుదల

ప్రజాశక్తి - వత్సవాయి : పోలంపల్లి మున్నేరు నుండి ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గురువారం నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలంపల్లి మునేరు డ్యామ్ కిందనున్న సుమారు 25 వేల ఎకరాల రైతులకు సాగునీరు అందక మిర్చి, వరి వేసుకున్న రైతులు చాలా ఇబ్బందులు పడవలసి వచ్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ సమస్యను రైతులు ఎంఎల్ఎ దృష్టికి ఆయన స్పందించి నీటి విడుదలకు చర్యలు తీసుకున్నారు.



నీరు విడుదల చేస్తున్న ఎంఎల్ఎ శ్రీరామ్ తాతయ్య

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు : మంత్రి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ డ్రైవ్ ఉద్యమం లాగా చేపట్టాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గహంలో మున్సిపల్ అధికారులు, ఆయా డివిజన్ల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించి శానిటేషన్ డ్రైనేజీ సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నగరంలో డ్రైనేజీలలో పూడికలు తీసి మురుగునీరుపారుదల సక్రమంగా పారేలా ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని, వర్షపు నీరు రోడ్లపై నిలవ ఉండకుండా అవసరమైతే ఇంజన్లతో తోడించాలని మంత్రి సూచించారు. అమత్ ఫేస్-1 కింద 4 కి.మీ.పైప్లైన్ ల అభివద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కొన్నిచోట్ల డ్రైనేజీ కల్వర్టులు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తక్షణం వేయాల్సిన రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నగరంలో డ్రైనేజీ నీటి పారుదల సరిగా ఉండేలా కనెక్టివిటీ లేని చోట్ల డ్రైనేజీలను కనెక్ట్ చేయడం జరగాలన్నారు. తాగునీటి సరఫరా గురించి ప్రత్యేకంగా సమీక్షిస్తామన్నారు ఈనెల 22, 23 తేదీల్లో కేంద్ర అధికారులు బందం నియోజక వర్గంలో పర్యటించి డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు గుర్తిస్తా యని, వాటిని మెరుగుపరిచేందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఆయా డివిజన్లో వీధిదీపాల సమస్యలు పరిష్కారానికి టెండర్లు పిలుస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాదు, బండి రామకష్ణ, ఇలియాస్ పాష , డివిజన్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కుష్టు వ్యాధి సర్వేలో భాగంగా గురువారం ఇంటింటికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 9 సచివాలయాల్లో గల 26 మంది ఆశ కార్యకర్తలకు 26 టీములుగా విభజించినట్లు తెలిపారు. ఈ 26 ఆశలు ప్రతి ఇంటికి వెళ్లి ఆగస్టు 2వ తేదీ లోపు అన్ని ఇళ్లను ఒక మేల్ వాలంటీర్ తో కలిసి పరీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో ఎవరికన్నా మచ్చలు ఉండడం జరిగితే దానిని లెప్రసీ అనుమానిత కేసుగా గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపిస్తే డాక్టర్ వాటిని పరీక్షించి అది కుష్టు వ్యాది అవునా కాదా అని నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని, పీహెచ్ఎం అనురాధ, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా హెచ్ఐవి బాధితులకు గురువారం ఆసుపత్రి కంటి వైద్యులు జి. భానుమూర్తి కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు.బందరు ప్రభుత్వ ఆసుపత్రి చరిత్రలో ఇప్పటి వరకు హెచ్ఐవి బాధితులకు శస్త్ర చికిత్సలు చేసిన దాఖలాలు లేవన్నారు.ఇటువంటి వారందరినీ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి కి రిఫర్ చేసే వారన్నారు.మెడికల్ కళాశాల వచ్చిన తరువాత నిష్ణాతులైనా వైద్యులు అందు బాటులోకి రావడంతో ఇటువంటి శస్త్ర చికిత్సలు సులభతరంగా చేయగలు గుతున్నమన్నారు. ఇకపై ఇటువంటి శస్త్ర చికిత్సలు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని రోగులు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు భాను మూర్తి సూచించారు.

4న సతీష్‌రెడ్డికి పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత రక్షణ మంత్రి సలహాదారు, డిఆర్‌డిఓ మాజీ చైర్మన్ అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ జి సతీష్ రెడ్డికి మండలి వెంకటకష్ణారావు తెలుగు వైభవ పురస్కారం ప్రధానం చేయనున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి ఫౌండేషన్ చైర్మన్ మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 4వ తేదీన అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో మండలి వెంకటకష్ణారావు 99 వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా ఒకే వేదిక మీదకు తెచ్చిన మహనీయుడు వెంకట కష్ణారావు అన్నారు. ఆయన స్ఫూర్తి అర్థం ఏర్పరిచిన ఈ తెలుగు వైభవ పురస్కారాన్ని గతంలో ప్రముఖ సినీ నేపథ్య గాయని పి సుశీల ప్రపంచ ప్రసిద్ధ క్యాన్సర్ వైద్య నిపుణులు అమెరికాలో స్థిరపడిన డాక్టర్ నూరి దత్తాత్రేయులకు ప్రధానం చేసినట్లు తెలిపారు. భారతదేశానికి అబ్దుల్ కలాం తర్వాత ఆయన స్థాయిలో చేసిన మె సై ల్ మాన్ సతీష్ రెడ్డికి ఈ ఏడాది ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు బుద్ధ ప్రసాద్ చెప్పారు.

హత్య కేసులో అరెస్టు

పమిడిముక్కల : వ్యక్తిని హత్య చేసిన ఘటనలో 24 గంటల్లో కేసును చేధించినట్లు పమిడిముక్కల సిఐ కిషోర్‌కుమార్ తెలిపారు. పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో గండికోట రాంబాబును హత్య చేసిన ఘటనలో మృతుడి తల్లి పద్మను అరెస్టు చేసినట్లు తెలిపారు. మద్యం తాగిన మత్తులో పలుమార్లు తల్లితో అసభ్యంగా ప్రవర్తించడంతో విసుగు చెందిన తల్లి రాంబాబును పచ్చడిబండతో కొట్టి అంతమొందించినట్లు సిఐ తెలిపారు. మృతుడి తల్లిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జగన్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం బెంగళూరు నుంచి విమానంలో గన్నవరం వచ్చారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తలసిల రఘురాం, పార్టీ నాయకులు కొమ్మా కోట్లు, శీలం రంగారావులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కారులో తాడేపల్లిలోని ఇంటికి వెళ్లారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : మెరిట్, పేద విద్యార్థులకు తోచిన విదంగా సాయంచేయడం ద్వారా వారిని ఉన్నత స్థాయికి చేరుకునేలా రోటరీక్లబ్ ప్రోత్సహిస్తుందని ఉయ్యూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు సీహె చ్ నాగసుబ్రమణ్యం అన్నారు. ఉయ్యూరుకు చెందిన ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వై.లలితకు పులి శ్రీరామ్ కళ్యాణ్ ఆర్థికసాయంగా పంపిన రూ. 10వేల చెక్కు గురువారం క్లబ్ ద్వారా సుబ్రమణ్యం అందజేశారు. కషి, పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని పేరుప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించారు. కేసీపీ జనరల్ మేనేజర్ వీవీ పున్నారావు, రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ పులిశ్రీనివాసరావు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్, క్లబ్ సభ్యులు జి. వెంకటేశ్వర్లు, ఎన్. అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

బోనస్ చెల్లించాలని వినతి

పెనమలూరు : గత సంవత్సరం డిసెంబర్‌లో నిర్వహించిన సమ్మె కాలం నగదు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు తాడిగడప మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నెల పండుగ బోనస్ వెయ్యి రూపాయలు రావాల్సి ఉందని, గతంలో వీటి గురించి వినతిపత్రాలు అందించామని కమిషనర్‌కు తెలిపారు. జూన్ నెల జీతంతో కలిపి ఇస్తామని చెప్పి ఇంతరవరకు ఇవ్వలేదని, తక్షణమే సమ్మె కాలం నగదు, బోనస్ ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించని నేపథ్యంలో సమ్మె చేపడ తామని హెచ్చరించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో కార్మికులు వై. సరళ, కె. విజయ, జోజిమేరి, దుర్గారావు, ఎం. కొండలరావు, త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

మున్సిపల్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం స్థానిక కాలేఖాన్ పేట మున్సిపల్ హైస్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల బోధన, ఫలితాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు సంబంధిత రికార్డులు, ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు పరిశీలించారు. బయోలాజికల్ సైన్స్ లాబరేటరీ ఎక్విప్మెంట్ పరిశీలించారు. లైబ్రరీలో ఏ ఏ రకాలైన పుస్తకాలున్నాయి ఆరా తీశారు. లైబ్రరీ బుక్స్ ఇషఉ్య రిజిస్టర్ తనిఖీ చేసి విద్యార్థులు ఏ ఏ పుస్తకాలు చదవడానికి ఆసక్తి చూపుతున్నారని అడిగి తెలుసు కున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఇంగ్లీష్ భాష పట్ల వారికి గల ఆసక్తి,ప్రావీణ్యం పరిశీలనకై పాఠ్యపుస్తకం చదివించి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఉపాధ్యాయులచే ఓపెన్ చేయించి, దీని ద్వారా వీడియో పాఠాల బోధన పరిశీలించారు. నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పొందేందుకు టాలెంట్ ఎగ్జామ్ కు సిద్ధ పరచడానికి వినియోగిస్తున్న పుస్తకాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో విద్యార్థులతో బాగా ప్రాక్టీస్ చేయించాలని, మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలనకై కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి సంతప్తి వ్యక్తం చేస్తూ, అన్నం పలుకుగా ఉందని, ఇంకా ఉడికించాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్, ఎంఈఓ -2 గురు ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి కలెక్టర్ వెంట ఉన్నారు



విద్యార్థినీలతో కలసి మధ్యాహ్న భోజనం చేస్తున్న కలెక్టర్

జనసేన సభ్యత్వం నమోదు



సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్న బండి రామకృష్ణ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో బండి రామకృష్ణ గురువారం క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్ల రూపాయలు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొంది ప్రమాదంలో గాయాలు పడి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం నమోదుకు గురువారం నుండి ప్రారంభమై ఈ నెల 28 ముగుస్తుందని, సభ్యత్వం కోసం ఆధార్ కార్డ్ ఫోటో,పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,నామినీ ఆధార్ కార్డ్ ఫోటో,500 రూపాయలు, మొబైల్ నంబర్ వుండాలని రామకష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, గల్లా తిమోతి, మహమ్మద్ సమీర్, కొండమేస్త్రీ, కర్రిమహేశ్, బండికరుణాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** జనసేన పార్టీ ప్రతి ఒక్క వాలంటీర్ 250 మంది చొప్పున సభ్యత్వ నమోదు చేయించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయం లో గురువారం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. పార్టీ సభ్యత్వ నమోదు క్రియాశీలక వాలంటీర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తొలి సభ్యత్వాన్ని క్రియాశీలక వాలంటీర్ బచ్చు కష్ణకుమారి ద్వారా పొందారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీకృష్ణయాదవ సేవా సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలను వృద్దుల మధ్య జరుపుకోవడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం శ్రీకష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్‌రోడ్డులోని వృద్దుల అశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటక శ్రీకాంత్, కళ్యాణి దంపతుల కుమార్తె కాశ్వి 4వ పుట్టినరోజును పురస్కరించుకుని వృద్దులకు దుప్పట్లు, పండ్లు, భోజనాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గరావు పాల్గొన్నారు.

రేపు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జూలై 20 తేదీ ప్రతి ఏడాది ప్రపంచ చదరంగం దినోత్సవం పురస్కరించుకొని విజయవాడలోని ఫన్ టైమ్స్ వేదికగా ఈనెల 20వ తేదీ శనివారం రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు, అట్లూరి సుధారాణి, ఫన్ టైమ్స్ వైస్ ప్రెసిడెంట్ అట్లూరి సుమ బిందు కార్యదర్శులు కిలారు వెంకట శివాజీ, కోశాధికారి ముప్పవరపు సతీష్ పాల్గొని పోటీలకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. చదరంగం పోటీలకు ఫన్ టైమ్స్ తరపున సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ పోటీలకు 26 జిల్లాల నుంచి సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి 20 మంది క్రీడాకారులకు, ప్రత్యేకంగా విద్యార్థులకు అండర్ - 07,09,11,13,15 వివిధ ఏజ్ గ్రూపులో కూడా సుమారుగా రూ.30 వేలు పారితోషకంతో పాటు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు ఉంటాయని అని తెలిపారు, ఈ పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు 92 46 18 18 58 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఖాసిం మందుల రాజీవ్ కోరారు.

'తెలుగు రాష్ట్రాలతో కలిసి పనిచేస్తాం'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇరు తెలుగు రాష్ట్రాలతో కలిసి పని చేస్తామని అసోచామ్ ఏపీ తెలంగాణ చైర్మన్ కటారు రవికుమార్ రెడ్డి అన్నారు. అసోచామ్ మొదటి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని నోవాటెల్లో నిర్వహించారు. అసోచామ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్, ఏక్సిస్ ఎనర్జీ గ్రూప్ సీఎండీ కటారు రవికుమార్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో సహకరించడానికి ఛాంబర్ యొక్క నిబద్ధతను రవికుమార్ రెడ్డి నొక్కి చెప్పారు. సుస్థిరత, సాధికారత, వ్యవస్థాపకత, డిజిటలైజేషన్ వంటి కీలక రంగాలను గుర్తించి పరిష్కరించేందుకు అసోచామ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుందని అన్నారు. ఈ రాష్ట్రాల్లో కలుపుకొని, స్థిరమైన సామాజిక, ఆర్థిక వృద్ధిని నడపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఏపీలో ఇటీవలి ఎన్నికలలో విజయం సాధించిన నారా చంద్రబాబు నాయుడిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో శ్రీధర్ పిన్నపురెడ్డి, బన్సిధర్ బండి తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం షాపుల వేలం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన ఎనిమిది షాపులను అద్దెకు ఇచ్చే టెండర్ కం వేలంపాటకు అనూహ్యస్పందన లభించింది. దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ కె.అనూరాధ ఆధ్వర్యంలో గురువారం ఈ షాపులకు అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలం పాట నిర్వహించారు. దేవస్థానం నిర్వహించిన షాపుల వేలం పాటలో మొత్తం 28 మంది పాటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి గొడవలు జరక్కుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. దేవస్థానం కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు, పలువురు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు మాట్లాడుతూ మొత్తంగా ఎనిమిది షాపులకు సంబంధించి నెలకు రూ. 78,700 లు దేవస్థానంనకు ప్రతి నెలా అద్దె రూపేణా లభించనుందని తెలిపారు. ముందస్తు డిపాజిట్‌ల రూపంలో కూడా నాలుగు లక్షల రూపాయల ఆదాయం దేవస్థానానికి సమకూరిందని తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ.వి రవీంద్ర బాబు కుటుంబం, పాండిచ్చేరి హోం మంత్రి తిరు ఎ నమశ్శివాయం కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఆలయానికి విచ్చేశారు. వీరిక ఆలయ ఈవో కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. ఆలయ ఇఒ కె.ఎస్. రామారావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటం అందజేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ప్రముఖ చిత్ర నటులు (కథానాయకులు) వరుణ్ సందేశ్ శ్రీ అమ్మవారి దర్శనార్థం గురువారం ఆలయానికి విచ్చేశారు.

ఎడతెరిపి లేని వర్షం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో గురువారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేంత వరకు జోరున వర్షం కురుస్తూనే ఉంది. దీంతో డ్రైయిన్లు పొంగిపొర్లడంతో రహదారులు, వీధులు తటాకాలుగా దర్శనమిచ్చాయి. లోతట్టు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం నమోదయింది. పిఎన్ బస్‌స్టేషన్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జి, కాళేశ్వరరావు మార్కెట్ సమీప రైల్వే అండర్ బ్రిడ్జిలో నీరు చేరి, రాకపోకలకు కొంత ఆటంకం ఏర్పడింది. తుఫాను ప్రభావంతో మూడు రోజుల పాటు బలమైన వర్షాలుంటాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఆ ప్రభావంతో తొలి రోజున రోజంతా వర్షం కురిసింది. అధ్వానంగా తయారయిన డ్రైయిన్ల వల్ల అటు వర్షపునీరు, ఇటు మురుగునీటితో రహదారులు, డ్రైయిన్లు పొంగిపొర్లుతూ కలిసిపోయాయి. ఎడతెరిపి లేని వర్షం కారణంగా జనజీవనంపై తీవ్రమైన ప్రభావం చూపింది. ప్రధానంగా హాకర్స్, భవన నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు, చుట్టూ గ్రామాల నుంచి రోజువారీగా విచ్చేసే వేలాది మంది కార్మికులు, ఆయా చిరు వ్యాపారాలు చేసుకొని వెళ్లే వారికి కూడా ఈ వర్షం ఆశనిపాతంగా తయారయింది. మరొక వైపున ఈ వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంత రైతులు ఖరీఫ్ సాగుకు ముమ్మరంగా దిగారు.

జిల్లా యావరేజ్ వర్షపాతం 4.04 ఎం.ఎం, టోటల్ వర్షం 80.8 ఎం.ఎం, ఎన్‌టిఆర్ జిల్లాలో 4.04 యావరేజ్ వర్షపాతం నమోదుకాగా, 80.8 జిల్లా మొత్తంగా వర్షం నమోదు అయింది. అత్యధికంగా తిరువూరు మండలంలో 13.4 మిల్లీమీటర్లు (ఎం.ఎం) వర్షం కురవగా, చందర్లపాడు మండలంలో 0.4 మిల్లీమీటర్ల అత్యల్ప వర్షం నమోదు అయింది. రెడ్డిగూడెం మండంలో 10.2 ఎం.ఎం, విసన్నపేట మండలంలో 10.0, గంపలగూడెం 6.4, మైలవరం 6.2, ఎ.కొండూరు 5.8, విజయవాడ సెంట్రల్ మండలంలో 4.2, వెస్ట్ 4.2, విజయవాడ దక్షిణం మండలం 3.8, విజయవాడ రూరల్ మండలంలో 3.6, ఈస్ట్ 3.6, వీరులపాడు 2.2, ఇబ్రహీంపట్నం 1.8, జగ్గయ్యపేట 1.6, జి కొండూరు1.6, పెనుగంచిప్రోలు 1.2, వత్సవాయి 0.6 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురవగా, నందిగామ, కంచికచర్ల మండలాల్లో వర్షం నమోదు కాలేదని జిల్లా రెవెన్యూ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. **కంచికచర్ల :** జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి... బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేనివానకు ముసురుపట్టింది. బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి నుండి గురువారం రాత్రివరకు జల్లు కురుస్తూనే ఉంది. దీంతో కంచికచర్ల, వీరులపాడు, నిన్నమొన్నటి వరకు ఆశానకంగా ఉన్నాయనుకున్న మెట్టపంటలైన పెసర, మినుము, మొక్కజొన్న, పత్తిపొలాల్లో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగాయి. లోతట్టు పొలాల్లో నీరు నిలబడి మొక్కలు కుళ్లిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే ముసురు పట్టడం వల్ల నారుమళ్ళు ఆశాజనకంగా ఉన్నాయి. ఇబ్బందులు పడ్డారు. మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికలు రైతులకు, ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి.

నిబద్ధత కలిగిన వ్యక్తి నరసింహమూర్తి

ప్రజాశక్తి - విజయవాడ : ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తించి, అందరి అభిమానాలు చూరగొన్న అధికారి కె.నరసింహమూర్తి అని పలువురు అధికారులు కొనియాడారు. విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో అకౌంట్స్ ఆఫీసర్‌గా పని చేసి బదిలీ అయిన నరసింహమూర్తికి ఘనగా వీడ్కోలు పలకడంతో పాటు విఎంసి నూతనంగా అకౌంట్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.సత్యనారాయణమూర్తికి స్వాగతం పలుకుతూ విఎంసిలోని ప్రధాన కార్యాలయంలో గురువారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కమిషనర్ డాక్టర్ ఎ.మహేష్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ కే సత్యవతి మాట్లాడుతూ తాను నగరపాలక సంస్థలో బాధ్యతల్లో చేరిన సమయంలో మొట్టమొదటిసారిగా పరిచయమైన అధికారి నరసింహమూర్తి అని అన్నారు. ఈ



మాట్లాడుతున్న అధికారి

కార్యక్రమంలో సుపరిండెంట్ ఇంజనీర్ (ఎస్‌ఇ) రామ్మోహన్‌రావు, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, ఎ.ఒ ఆఫీసు స్టాఫ్, ఇతర అధికారులు, విఎంసి కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు. నరసింహమూర్తికి అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

వార్డు సచివాలయ ఉద్యోగులకు సభ్యత్వం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సచివాలయ ఉద్యోగులకు ఇకపై ఏపీ ఎన్జీవో సంఘం అన్నివేళలా అండగా ఉంటుందని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో గురువారం నాడు ఎపి ఎన్జీజీఓస్ నగర శాఖ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలోతొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సభ్యత్వం కల్పించారు. నగరంలో వివిధ సచివాలయ ఉద్యోగులు ఏపి ఎన్జిఒ సంఘం నగరశాఖలో సభ్యత్వం తీసుకున్న సందర్భంగా విద్యాసాగర్, నగర శాఖ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు సచివాల య ఉద్యోగుల సమస్యలపై ఒంటరిగానే చేసిన పోరాటాలలో ఇకనుంచి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కూడా మరింత బలంగా వీరి సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం కోసం కృషి



సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

చేస్తుందని హామీ ఇచ్చారు. సంఘంలో సభ్యులుగా చేరిన ప్రతి ఉద్యోగి సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రాజు బాబు నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ సెక్రటరీ ఎస్‌కె.నజీరుద్దీన్ నగర శాఖ నాయకులు రాజశేఖర్, వి.వి.ప్రసాద్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ సిల్క్ గ్యాలరీస్ ఓపెనింగ్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పీ చైర్మన్ గద్దె అనురాధ రిబ్బన్ కట్ చేశారు ఇండియన్ సిల్క్ గ్యాలరీస్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారిగా విజయవాడ సిటీలో బందర్ రోడ్ ఏ కన్వెన్షన్ హాల్లో 14 రాష్ట్రాల నుంచి విధానమైన రకాల మాన్యువల్ సిల్క్ హ్యాండ్లూమ్ సిల్క్ బెనారస్ చందేరి కాంచీపురం బెంగాలీ క్రేప్ ఉప్పాడ జిందల్స్ కూటంపల్లి ఇక్కట్ శారీస్ గద్వాల్ నారాయణపేట్ వెస్ట్ బెంగాల్ ఎంబ్రాయిడింగ్ సారీస్ వివర్స్ వచ్చి మాన్యువల్ ప్రైస్ లోనే అందించడం జరుగుతుందని, హ్యాండ్లూమ్ సిల్క్ కలిసి ఉన్న సారీస్ మాత్రమే



ఇక్కడ దొరుకుతాయని, బెనారస్ దొరుకుతాయని, బేవర్స్ కూడా 20శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 22, వరకు జరుగుతుందని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంపి, ఎంఎల్‌ఎకు సన్మానం

ప్రజాశక్తి - కంచికచర్ల : కార్యకర్తల, నాయకుల సమిష్టి కృషి వల్లే ఇంతటి ఘన విజయాన్ని అందుకున్నామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కంచికచర్ల ఓసి క్లబ్‌లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యాలకు అభినందన సభ గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం పి కేశినేని చిన్ని మాట్లాడుతూ దేశం పార్టీ కార్యకర్తల కషి మరువలేనిదన్నారు. ప్రతి గ్రామ గ్రామాన దేశం పార్టీకి మెజార్టీ లభించిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేసినేని చిన్ని, ఎంఎల్ఏ తంగిరాల సౌమ్యలను టిడిపి నాయకులు కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



నాదెండ్లకు సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గురువారం విచ్చేసి జనసేన క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ని పశ్చిమ నియోజకవర్గ జనసేన నాయకులు బాడిత శంకర్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

నిందితుడికి జైలు

ప్రజాశక్తి - విజయవాడ : మత్తుమందు ఇచ్చి బంగారు చైనును దోచుకెళ్ళిన కేసులో నిందితునికి జైలు శిక్ష, జరిమానాను న్యాయస్థానం విధించింది. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 58/2022 సెక్షన్ 328,379 ఐపిసి కేసులో నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, బద్రాద్రి జిల్లా, కొత్తగూడెంకు చెందిన సమయ మంతుల వెంకటేశ్వర రావు (37)పై నేరం ఋజువైనందున గురువారం 13వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి.శేషయ్య నిందితునికి మూడు సంవత్సరాలు జైలు శిక్షా , 1,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

కెనరా రోబెకో ఫండ్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఓ.రామ రాజు ఒక ప్రకటనలో తెలిపారు., మార్కెట్లు బాగా పనిచేసినప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడానికి, ప్రతికూల పరిస్థితులలో నష్టాలను తగ్గించడానికి ఉద్దేశించిన ఓపెన్-ఎండెడ్ డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్ అయిన కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ఎన్‌ఎఫ్ఒ ఈ నెల 12న తెరవబడి, 26వ తేదీన మూసివేయ బడుతుంది. అన్నారు .ఈక్విటీల్లో 65 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫండ్ యొక్క స్థూల కేటాయింపు ఉంటుందని తెలిపారు.
వివరాలకు కెనరా రోబికొ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.